# పులకించిన వాడపల్లి దివ్య క్షేత్రం



## - ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చిన వాడపల్లి వెంకన్న

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్** : ముక్కోటి సందర్భంగా ఏకాదశి సందర్భంగా శుక్రవారం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దివ్య క్షేత్రం వేలాదిమంది భక్తజనంతో పులకించింది. స్వామివారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. తొలుతగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం స్వామివారు గరుడ వాహనంపై విహరిస్తూ అభయ ప్రదానం చేశారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పోలీట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు.




18వ

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,11 జనవరి 2025




## ప్రతిష్టాత్మక గోకులం పథకాన్ని

# కాకినాడ జిల్లాలో ప్రారంభించడం ముదావహం

## - కలెక్టర్ షణ్మోహన్






**ఉమ్మడి గోదావరిజిల్లాల సూర్యబ్యూరో** : శుక్రవారం పిఠాపురం మున్సిపల్ స్కూల్ ఆవరణలోసంక్రాంతి పండుగ పురస్కరించి నిర్వహించిన వేడకల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గోకులం ఫథకం ప్రారంభోత్సవం, పల్లెపండుగ-పంచాయితీరాజ్ ఉత్సవాల సభకు జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. ఈ వేడుకలకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ఆయన హార్దిక స్వాగతం పలికారు. అలాగేఈకార్యక్రమానికి విచ్చేసిన కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కి,ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్యప్రభ,కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామికి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోటసుధీర్‌కి,మాజీ శాసన సభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్ వర్మకి, జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ మర్రెడ్డి శ్రీనివాస్‌కి, బిజెపి ఇంచార్జ్ బి.కృష్ణంరాజుకి, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌కి,ఇతర ప్రజా ప్రతినిధులు, విచ్చేసిన పాత్రికేయులకు మరియు ప్రజలందరికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న గోకులం పథకాన్ని శుక్రవారం కాకినాడ జిల్లాలో పిఠాపురం నియోజక వర్గంలోని కుమారపురం గ్రామములో ప్రారంభిస్తున్నందుకు జిల్లా ప్రజలసంతోషాన్ని,ధన్యవాదాలను వారందరి తరపున గౌరవ ఉపముఖ్యమంత్రి గారికి తెలియజేసారు. ఈవేడుకకు మంత్రులు, ప్రియతమ నేతల రాకతో జిల్లాలో సంక్రాంతిశోభ,పండుగ హేల ముందుగానే సంతరించుకుందని ఆయన పేర్కొన్నారు. రహదార్లు ప్రగతి జీవనాడులని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో రహదార్లను అభివృద్ధి చేసి గ్రామాల సీమలను సుందరంగాను,గ్రామీణ జీవనాన్ని సౌఖ్యవంతంగాను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం క్రిందకాకినాడ జిల్లాలోని ఏడు నియోజక వర్గాలు, పెదపూడి,తాళ్లరేవు, కాజులూరు మండలాల్లో 151 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లను 96 కోట్ల 47 లక్షల నిధులతో సిసి రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు 1,072 పనులు చేపట్టామన్నారు. ఇప్పటివరకూ 25 కోట్ల 32 లక్షలు వ్యయంతో 504 పనులు పూర్తి చేసి 82.33 కిలో మీటర్ల సిసి రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. అలాగే మరో 41 కోట్ల 36 లక్షల నిధులతో 276 కిలో మీటర్ల పొడవైన బిటి రోడ్ల అభివృద్ధికి 71 పనులు చేపట్టామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో 17 కోట్ల 74 లక్షల నిధులతో 311 పనులు చేపట్టి 27.99 కిలోమీటర్ల పొడవున సిసి రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటివరకూ 3 కోట్ల 88 లక్షల నిధులతో 124 పనులు పూర్తి చేసి 14 కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించామని కలెక్టర్ షణ్మోహన్ తెలియజేసారు.

## సంక్రాంతి పోటీల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న సంక్రాంతి పోటీల ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఆత్రేయపురం కాలవరేవులో శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ మహేష్ కుమార్ సర్ ఆర్థర్ కాటన్ డ్రాగన్ బోటింగ్, రంగోలి కాంపిటీషన్, స్విమ్మింగ్, కైట్ ఫెస్టివల్ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఈసందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజుతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ టీ.రాజేశ్వరరావు, ఎంపీడీవో బికెఎస్ఎస్వి రామన్ లను ఆదేశించారు. శనివారం నుంచి మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్‌తోపాటు వివిధ శాఖలకు చెందిన మంత్రులు పాల్గొంటారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

## పారిశుధ్య పనుల తనిఖీ

### - తెల్లవారుజామున 32, 33 డివిజన్లలో పర్యటించిన కమిషనర్ భావన



**కాకినాడ,మేజర్‌న్యూస్** : స్మార్ట్ సిటీ కాకినాడను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నగర ప్రజల అందరిపైనా ఉందని, పారిశుధ్య నిర్వహణ విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కమిషనర్ భావన అన్నారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామునే.. కమిషనర్ భావన నగరంలో పర్యటించారు. 32, 33 డివిజన్లలో సీసీ థియేటర్, ఆనంద్‌భారతి రోడ్డు, రామకృష్ణారావు పేట, లచ్చిరాజు వారి వీధి ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. రహదారులను శుభ్రపరచడం, డ్రైయిన్లలో చెత్త తొలగింపు, ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్న తీరును గమనించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ వాహనాల రాకపోకల సమయాలను పరిశీలించారు. వాహనాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్, ఇన్‌స్పెక్టర్లు కమిషనర్ వెంట ఉన్నారు.

## శ్రీ సత్యదేవుని సన్నిధిలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు





**అన్నవరం,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామి వారి సన్నిధిలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు తెల్లవారుజామున రెండు గంటలకు అంత్రాలయంలో శ్రీ స్వామి, అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొల్పి అభ్యంగన స్నానం ఆచరింపజేసి తదుపరి పంచామృతాలుతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించి అనంతరం నూతన పట్టు వస్త్రములు ధరింపజేసి, వివిధ రకాల సుగంధ భరితమైన పుష్పములతో స్వామివారిని విష్ణుమూర్తి అవతారంలో, అమ్మవారిని లక్ష్మీదేవిగా అలంకరించి శేష పాన్పుపై ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఐదు గంటలకు ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు. ముక్కోటి ఏకాదశి కావడంతో శ్రీ స్వామివారి ఉత్తర ద్వార దర్శనార్థం వేకువజాము నుంచి భక్తులతో వ్రత మండపాలు, దర్శన క్యూలైన్లు, కిక్కిరిసాయి.

ముక్కోటి ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా వివిధ రకముల సగంధ భరితమైన పుష్పములతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దర్శనానంతరం భక్తులకు కదంబం ప్రసాదం వితరణ గావించారు. దేవస్థానం అధికారులు భక్తులను ఆహ్లాద పరిచేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ముక్కోటి ఏకాదశి మహా పర్వదిన ప్రత్తిపాడు శాసనసభ సభ్యురాలు వరుపుల సత్యప్రభ ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు, దేవస్థానం ఈవో సుబ్బారావు, ఏఈఓలు, ఆలయ అధికారులు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు ఉన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం ఈవో వీరసుబ్బారావుచర్యలు తీసుకున్నారు.

## ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలు పాటించాలి


### - మహాత్మా గాంధీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్**:నేటి యువత సాంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ ముందుకు సాగాలని మహాత్మా గాంధీ విద్యాసంస్థల కరస్పాండెంట్ సెక్రటరీ పి.ఎస్.రాజుఅన్నారు.శుక్రవారం ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్రేయపురం కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేసి నృత్యాలు చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విద్యాసంస్థల కరస్పాండెంట్ సెక్రటరీ పి.ఎస్. రాజు మాట్లాడుతూ విదేశీ సంస్కృతి విడనాడాలని, సమాజ సేవకు తమ వంతు సహకారం అందించినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లపూడి భాస్కరరావు, కళాశాల పాలకవర్గ సభ్యులు ముల్లపూడి సత్యనారాయణ, కనుమూరి రామలింగరాజు, బులుసు రవిశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడరన్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్** : పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల డిగ్రీ కళాశాల, హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఆవరణలో రంగవల్లుల పోటీలునిర్వహించారు. విద్యాసంస్థల ప్రాంగణమంతా సంక్రాంతిని ప్రతిబింబించే అందమైన రంగవల్లులతో చక్కగా ముస్తాబైనట్లు తీర్చిదిద్దారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి తెలుగువారు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు.సంక్రాంతి తెలుగువారి సంస్కృతిలో అంతర్భాగం అని పేర్కొన్నారు. అనంతరం హైస్కూల్‌అకాడమిక్ డైరెక్టర్ ఆర్ ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు మన సాంప్రదాయ పండుగలను తెలియజేయాలని సంకల్పంతో ప్రతిసంవత్సరం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం పండుగల దేశమని, సంతోషం, సందడి కలిస్తే సంక్రాంతి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాలించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్సాహంగా భోగిమంట వేసి సంక్రాంతి శోభను పట్టణానికి ముందుగానే తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో హైస్కూల్‌హెచ్‌ఎం ఎం.చిట్టిబాబు,డిగ్రీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాంచౌదరి,మోడరన్‌స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఠాపురం నుండే ప్రక్షాళన మొదలు పెడతా...

- గంజాయి బ్యాచ్‌లను, వీధి రౌడీలను ఉపేక్షించవద్దు
- మా వాళ్లను వదిలిపెట్టమనడం లేదు... తప్పు చేస్తే నన్ను కూడా శిక్షించండి
- తిరుపతిలో జరిగిన ఘటన బాధ కలిగించింది
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొని వివిధ శాఖల స్టాల్స్ పరిశీలన



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : పిఠాపురం నుండి ప్రక్షాళన మొదలు పెడతానని, వీధి రౌడీలను గంజాయి బ్యాచ్ లను ఉపేక్షించవద్దని పిఠాపురం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పిఠాపురం స్థానిక రాజీవ్ గాంధీ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో... నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో పాల్గొని... హరిదాసు కీర్తనలు, పిట్టల దొరల కోతలు, జంగమదేవరల జోస్యాన్ని ఆసక్తిగా ఆలకించారు. సంక్రాంతి పండుగ వేళ హరిదాసుకు బియ్యం వేసి మన సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, మత్స్య, జౌళి, గ్రంథాలయ, ఉద్యానవన, మహిళాశిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు.

**- వివిధ శాఖల స్టాల్స్ సందర్శన**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో డ్రోన్ల పని తీరు, సమీకృత వ్యవసాయ వల్ల లాభాలు, మిల్లెట్ సాగు విధానం, నిత్యం ఆదాయం ఇచ్చే ఏటీఎం మోడల్ వ్యవసాయం పొలంబడి, సేంద్రీయ ఎరువుల తయారీ, వినియోగంతదితర అంశాలపై అధ్యయనం చేశారు. సహజ సిద్ధంగా పండించిన చిరుధాన్యాలు ఈస్టాల్‌లో ఆకర్షణగా నిలిచాయి.పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లో రాయితీతో పాడి రైతులకు అందిస్తున్న మేత కటింగ్ యంత్రం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ స్టాల్లో పందెం పుంజు, మేకలతోపాటు పుంగనూరు ఆవు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పశుగ్రాసం, వివిధ రకాల దాణాలను ఈ స్టాలో ప్రదర్శించారు. పట్టు పరిశ్రమ శాఖ స్టాల్లో సెరీ కల్చర్, పట్టు గూళ్ల పెంపకం, మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్లో సముద్రంలో లభించే వివిధ రకాల మత్స్య సంపదను ప్రదర్శించారు. పండుగొప్ప, టూనా, వంజరం లాంటి చేపలు, మండ పీతలు, రొయ్యలను ప్రదర్శించారు. అటవీ శాఖ స్టాల్లో ఆలివ్ రిడ్లీ తాబేలుతో పాటు వివిధ రకాల పక్షుల నమూనాలను తిలకించారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణాలకు కారణాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోరంగి అభయారణ్యంలో వన్య ప్రాణుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపైనా ఆరా తీశారు. ఉద్యాన శాఖ స్టాల్లో వివిధ రకాల పండ్లు, కూరగాయలతో పాటు సూక్ష్మ సేద్యం, బిందు, తుంపర సేద్యం, ఆయిల్ పామ్ విస్తరణ వివరాలు తెలుసుకున్నారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ కింద తుంపర సేద్యం పరికరాల మంజూరు పత్రాలను పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ముగ్గురు రైతులకు అందజేశారు. గర్భిణులకు సీమంతం వేడుక,గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక గ్రూపులు తయారు చేసిన తినుబండారాల స్టాళ్లు, రాష్ట్రానికే తలామానికంగా నిలిచే కొయ్య బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు గర్భిణులకు సీమంతం వేడుక నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు భోగి పళ్ల ఉత్సవం నిర్వహించారు. ఉప్పాడ, జాందానీ చీరల ధరలు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.

**- తిరుపతి ఘటన బాధ కలిగించింది : పవన్ కళ్యాణ్**

తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధ కలిగించిందని, సంబంధిత అధికారులు అప్రమత్తంగా పనిచేసి ఉంటే ఘటన జరిగి ఉండేది కాదన్నారు. పాలన ప్రారంభించి ఆరు నెలల సమయం ముగిసిందని, ఇక నుండి ప్రతి జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు.

తప్పు చేస్తే నన్ను కూడా శిక్షించండి, మా వాళ్లను కాపాడమనడం లేదని, కానీ రాజ్యాంగాన్ని కాపాడమంటున్నా... మన ఇంటి శుభ్రపరచుకున్నాక బయట శుభ్రం చేయాలి, అదే విధానాన్ని పాటిస్తా, మొదట పిఠాపురాన్ని శుభ్రం చేస్తా...పిఠాపురంలో ఉన్న ప్రతి గ్రామంలో అందరూ నాకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దొంగలను గంజాయి బ్యాచ్ లను అరికట్టాలి, రథాల పేట, ఇందిరా నగర్, అగ్రహారం వంటి ప్రాంతాల్లో...గంజాయి వాడకం పెరిగింది. ఆర్ఆర్‌బి హెచ్ఆర్ కళాశాల వద్ద ఈవ్ టీజింగ్ పెరిగింది. సెటిల్మెంట్లతో చెలరేగిపోతున్నారు. నిశ్సహాయ స్థితిలో ఉన్న ఆడ పిల్లలను వేదించడం మగతనం కాదు, మీరు మగవాళ్లు అని నిరూపించుకోవడానికి దేశం కోసం ఆర్మీలో చేరి నిరూపించుకోండి, తిరుపతి ఘటన నేపథ్యంలో... సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పేందుకుమనసురాకపోయినా... అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా... అంటూ ఉద్విగ్నంగా ప్రసంగించారు ఈపల్లె పండగ వారోత్సవ కార్యక్రమంలో... కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ ఇంఛార్జులు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్వీఎస్ఎన్ వర్మ, కృష్ణంరాజు ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.


# కేంద్ర నీటి వనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి

## స్వాగతం పలికిన కలెక్టర్

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : శనివారం పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి పరిశీలన నిమిత్తం చైర్‌పర్సన్ రాజీవ్ ప్రతాప్ రూడీ నేతృత్వం లోని కేంద్ర నీటి వనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2024-25) సభ్యులకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శుక్రవారం సాయంత్రం స్థానిక మధురపూడి విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం పలకడం జరిగింది. అనంతరం బృంద సభ్యులతో కలిసి స్థానికంగా రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన విడిదికి చేరుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియచేశారు. కమిటీ సభ్యులకు స్వాగతం పలికినవారిలో ఇరిగేషన్ ఈఎన్‌సి ఎం. వెంకటేశ్వర రావు, ఇతర అధికారులు ఉన్నారు



## అభయ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని రావులపాలెం మారుతీనగర్‌లో వేంచేసి ఉన్న అభయ ఆంజనేయస్వామివారిని అలాగే కనక దుర్గమ్మ అమ్మవారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి, పడాల బుల్లికొండారెడ్డి, కోట వెంకటేశ్వరరావు, సిద్దిరెడ్డి శ్రీను మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపతి పీఠంలో "ముక్కోటి వైకుంఠం"

### - స్వయంభూ గర్భాలయంలో అలరించిన శ్రీవారు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉత్తరదిక్కుగా నాలుగడుగులు వేసి వెళ్లాల్సిన దిక్కుకు పయనించడం ఆగమ ధర్మశాస్త్ర నియమం కాగా ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనంలో శ్రీవారిని దర్శించడం ముందు తరాల మోక్షాన్ని అనుగ్రహించే మహత్తర పర్వంగా పూర్వీకులు పాటించిన సంప్రదాయమని స్వయంభూ భోగి గణపతి పీఠం పేర్కొంది. శ్రీవారు ముక్కోటి దేవతలతో కలిసి వుండే సమయంలో ఉత్తర ద్వారంగా దర్శించడం ఉత్తమ ఫలిత భాగ్యంగా పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణ రాజు తెలిపారు. పీఠంలోని స్వయంభూ గర్భాలయంలో నిలువెత్తు వేంకటేశ్వరస్వామివారి దివ్య మంగళ విగ్రహానికి తోమాల సేవలతో శ్రీవారి భక్తులు విశేష పూజలు నిర్వహించి ధనుర్మాస వైభవం చాటారు. శనివారం ఉదయం శ్రీవారిపాదాల వద్ద 67వ జపయజ్ఞ పారాయణ జరుగుతుందన్నారు.

# ముమ్మాటికీ ఇది ప్రభుత్వ వైఫల్యమే

- తొక్కిసలాట ఘటనపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే చిర్ల
- మొదటి ముద్దాయిగా చంద్రబాబును, రెండవది చైర్మన్, మూడోవది ఈవోపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్




**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రపంచంలోనే పేరెన్నికగన్న తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన తొక్కిసలాట ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని, అందుకు మొదటి ముద్దాయిగా చంద్రబాబును, రెండవ ముద్దాయిగా చైర్మెన్ నాయుదును, మూడవ ముద్దాయిగా ఈఓలపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సంఘటనలో దేవస్థానం చైర్మెన్, ఈఒ, అదనపు ఈఒలపై క్రిమినల్ కేసులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. శుక్రవారం రావులపాలెం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంఘటన ప్రభుత్వ చేతగానితనంతో జరిగిన ఘటన అని, చంద్రబాబు మూడు రోజులు కుప్పంలో ఉండి మొత్తం పోలీస్ వ్యవస్థను అక్కడ కాపలాగా పెట్టుకుని, టీటీడీ దగ్గర పోలీస్‌లు లేకుండా చేయడం వల్ల ఈ ఘటన జరిగిందని ఆయన అన్నారు. వైకుంఠ ఏకాదశికి పెద్ద ఎత్తున భక్తులు వస్తారన్న సమాచారం ఉన్న నేపథ్యంలో ముందుగా ఎందుకు ఏర్పాట్లు చేయలేదో చెప్పాలని, పది రోజులు నుండి జారీ చేయవలసిన టికెట్‌లు రెండు మూడు రోజుల్లో జారీ చేయడం ఈ ఘటనకు మరో కారణంగా ఈయన పేరొన్నారు. అస్సలు సాక్షాత్తు చైర్మెన్ నాయుడు టికెట్ జారీ అంశం నాకు తెలియదని చెప్పడం వెనుక పరమార్థం ఏంటో వివరణ ఇవ్వాలని అయన కోరారు. హైదరాబాదులో సినిమా చూడడానికి హీరో వెళ్లిన సమయంలో ఒక మనిషి ప్రాణం పోతే అతనిపై క్రిమినల్ కేసు పెట్టి, కఠిన సెక్షన్‌లు వేసి అరెస్టు చేశారని, మరి ఇక్కడ తొక్కిసలాట ఘటనలో ఆరుగురు చనిపోతే, చిన్నస్థాయి వ్యక్తులపై తూతూమంత్రంగా కేసు కట్టి, చిన్నోళ్ళను బకరాలు చేయడం సిగ్గుచేటన్నారు. హైదరాబాదులో హీరో అల్లు అర్జున్ మృతురాలి కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు సహాయం చేస్తే ఇక్కడి ప్రభుత్వం మాత్రం తొక్కిసలాట ఘటనలో మృతులకు 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించి చేతులు దులుపుకోవడం సమంజసం కాదన్నారు. మా నాయకుడు జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేసినట్టు ఏభై లక్షలు రూపాయిలు పరిహారంగా ఇవ్వాలని అన్నారు.

అనంతరం చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఇక్కడ ఎమ్మెల్యే నాపై కొన్ని ఆరోపణలు చేసారని ఇసుక అక్రమ రవాణాపై ధ్వజమెత్తితే దొంగే దొంగ అని అరుస్తున్నారని నన్ను ఉద్దేశించించి మాట్లాడారని, ఇప్పటికీ రేయింబవళ్లు ఊబలంక, పొడగట్లపల్లి, అంకంపాలెం, పులిదిండి రాంప్‌లలో తవ్వకాలు జరగడం లేదా అని ప్రశ్నించారు. అనంతరం జగ్గిరెడ్డి తండ్రి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిర్ల సోమసుందరం రెడ్డి 88వ జయంతి సందర్భముగా సెంటర్‌లో ఉన్న రాజశేఖర్‌రెడ్డి సోమసుందర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలులు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీటీడీ ఘటనలో మృతులకు నివాళులుగా క్రొవ్వొత్తులు వెలిగించి నల్లరిబ్బన్లు ధరించి కళావెంకట్రావు సెంటర్ నుండి హై స్కూల్ జంక్షన్ మీదుగా కోనసీమ ముఖద్వారం వరకు క్రొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించి మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆముదా మాజీ చైర్మెన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, కుడుపూడి శ్రీనివాస్, బోనం సాయిబాబు, తోరాటి లక్ష్మణరావు, సాక ప్రసన్న, తమ్మన శ్రీను, కర్రి నాగిరెడ్డి, బొక్క వెంకట లక్ష్మి, కప్పల శ్రీధర్, అశోక్ రెడ్డి, హనుమ, వర్మ, జవ్వాది రవి, దొమ్మేటి అర్జునరావు, గొలుగూరి ముని రెడ్డి, కొనలరాజు, గంధం అన్నవరం, బొక్క ప్రసాద్, సబ్బితి మోహన్‌రావు, పెనుమత్సా కృష్ణంరాజు, రెడ్డి చంటి, మార్గాని గంగాధర్ రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం బస్ డిపోలో నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జీ బండారు శ్రీనివాస్



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రావులపాలెం బస్ డిపోకు నూతనంగా వచ్చిన రెండు బస్సులను రావులపాలెం నుండి హైదరాబాదు రూటు నడిపేందుకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి, మైగపుల గురవయ్య నాయుడు, పెచ్చేటి చిన్నారావు, అంబటి కిషోర్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు బాసటగా ప్రజా ప్రభుత్వం

- పాడి రైతులకు అండగా గోకులం షెడ్డులు
- బడుగువానిలంకలో గోకులం షెడ్డులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్






**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** రైతులకు బాసటగా తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రజా ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోకులం షెడ్డులను ఎమ్మెల్యే సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పాడి రైతులకు అండగా నిలిచేందుకు ఈ గోకులం పథకం ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలో మూడు గోకులం షెడ్డులను ప్రారంభించామని, ఆలమూరు మండలంలో 49 గోకులాలు మంజూరు చేశామని, అందులో 22 పూర్తిచేశామని, మిగతా వాటిని ఈ నెలాఖరులోగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రావులపాలెం బస్ డిపో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** రావులపాలెం బస్ డిపోలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి సంక్రాంతి పండుగ వస్తున్న తరుణంలో మైగాపుల గురవయ్య నాయుడు సమకూర్చిన చీరలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్‌రాజు, జక్కంపూడి వెంకటస్వామి, కె.వి.సత్యనారాయణ రెడ్డి (చిన్న కెవి), పెచ్చేటి చిన్నారావు, అంబటి కిషోర్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై మహావిష్ణువు ఉత్తర ద్వార దర్శనం



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన వైకుంఠంలో మహావిష్ణువు గరుడ వాహనంపై ఉత్తర ద్వార దర్శనం ఇవ్వడం జరుగుతుందని అలా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న వారికి సకల పాపములు తొలగి కుటుంబంలో ఉన్న బాధలు హరించి సుఖ సంతోషాలతోసిరిసంపదలతో విరజిల్లుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసంఅని అర్చకులు వేణుగోపాలాచార్యులు తెలిపారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గోష్పద క్షేత్రంలోని సుందరగోవిందుడిని అవంతి ఫీడ్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అల్లూరి ఇంద్ర కుమార్ దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పట్టణంలోని 12 వార్డు బసివి రెడ్డి పేట నందు వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయం నందు తీర్థప్రసాదలను స్వీకరించారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న 7వ అడిషనల్ జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం 7వ అడిషనల్ జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి దర్శించుకున్నారు. వీరకి ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేద పండితులు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామ చంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది రమణ, వరహాలు, గౌరి, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## అన్నార్తులకు అన్నా క్యాంటిన్ ఎంతో ఉపయోగకరం- గంగాధరరావు



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేసి అన్నార్తులు ఒక్కపూటా కూడా పస్తులు లేకుండా మూడు పూటలా ఆహారం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లిందని శ్రీ గంగా హెచ్‌పి గ్యాస్ మేనేజింగ్ పార్టనర్ తలాటం గంగాధరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జ్మనదినం సందర్భంగా పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో ఉన్న అన్నా క్యాంటిన్ నందు మధ్యాహ్నం పూట భోజనాన్ని పేద ప్రజలకు ఉచితంగా ఆయన ఆర్థిక సహాయంతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి దానగుణం ప్రతీఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు. దీనికి ముందుగా ఆయన సతీమణి అనంతలక్ష్మీతో కలసి పెద్దాపురం మండలంలోని శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం నందు, శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు, శ్రీ వెంకటేశ్వర స్వామి, స్వామి వార్లను, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గంగా హెచ్‌పి గ్యాస్ కార్యాలయం నందు ఆయన జన్మదిన వేడుకలు, కార్యాలయ సిబ్బంది, డెలివరి బాయ్స్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## ఇంటి నుంచే ఉపాధి

### - సర్వీస్ ప్రొవైడర్ల నమోదు కార్యక్రమం



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయం నందు మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్ల నమోదు కార్యక్రమం ఇంటి నుంచి ఉపాధి పొందే శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంఎం తెలుపుతూ చేతివృత్తిదారులు ఇంటి నుంచే ఉపాధి పొందే విధంగా శిక్షణ కల్పించడం జరుగుతుందని, దీనికోసం వృత్తిదారులు పట్టణ పేదరికి నిర్మూలన సంస్థలో పేరు నమోదు చేయించుకోవాలని ఆమె తెలిపారు. మెప్మా కార్యాలయంలో సర్వీస్ ప్రొవైడర్ల ట్రయాంగిల్ సంస్థ ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. టిపిఓ చింతా ఫణికుమార్ మాట్లాడుతూ ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త, వాక్ టు వర్క్ కార్యక్రమంలో భాగంగా పట్టణ మహిళాసంఘాలు వారి కుటుంబ సభ్యులలో చేతివృత్తి దారులను గుర్తించడం జరుగుతుందని, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వర్క్, కార్పెంటరీ, గృహోపకరణాల రిపేర్లు, బ్యూటీషియన్లు, సుమారు 107 మందిని గుర్తించామని తెలిపారు. వీరికి ట్రయాంగిల్ సంస్థ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ధృవీకరణ పత్రం, జీవనోపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఓలు శ్రీదేవి, నర్గీస్, రీసోర్స్ పర్సన్‌లు, సర్వీస్ ప్రొవైడర్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆత్రేయపురంలో కాటన్ ట్రోఫీ సంక్రాంతి సంబరాలు

### - సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన అధికారులు, ప్రజాప్రతినిధులు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురంలో 11 నుంచి 13 వరకు నిర్వహించనున్న సర్ ఆర్థర్ కాటన్ ట్రోఫీ (సంక్రాంతి సంబరాలు) పడవ, ఈత, పతంగులు, ముగ్గుల పోటీలకు సర్వం సిద్ధమైంది. ప్రభుత్వ అధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ మహేష్ కుమార్, ఆర్డీవో శ్రీకర్ జిల్లా ఎస్పీ కృష్ణారావు, తాసిల్దార్ టి.రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్రామన్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీలలో జిల్లాలకు చెందిన జట్లు తలపడనున్నాయి. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల రాక, అంతర్జాతీయ జాతీయ స్థాయిలో సత్తా నాటుతున్న విజయవాడ చెందిన టెన్సింగ్ నార్కె అవార్డు గ్రహీత తులసి చైతన్య, జంగారెడ్డిగూడేనికి చెందిన పారా స్విమ్మర్స్ రవి కార్తిక్‌తోపాటు రాజేష్, చైతన్య భగవతి, కె. విష్ణు వంటి ప్రముఖ క్రీడాకారులు పోటీల్లో పాల్గొనున్నారు. ఒలింపిన్ ఈవెంటుకు సంబందించి పది మంది దివ్యాంగ క్రీడాకారులు కూడా పాల్గొంటారు. ఏపీ కెనాంగ్ అండ్ కయాకింగ్ అసోషియేషన్ సహకారంతో ఇవి జరగనున్నాయి. ప్రతినిధులు చైర్మన్ ప్రదీప్ నాయుడు, బలరామ్ నాయుడు, శివారెడ్డి పర్యవేక్షిస్తారు. పర్యాటక ఇరిగే షన్, మత్స్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. క్రీడాకారులకు స్థానిక కళాశాల, టీటీడీ కళ్యాణ మండపంలో వసతి కల్పించారు. పడవ పోటీల సాధనలో అంతర్జాతీయ క్రీడాకారిణి నాగిడి గాయత్రి తదితరులు వెంబడి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కొన్ని వాహనాలను పులిదిండి, ఉచ్చిలి లొల్ల వాడపల్లి మీదుగా మళ్లించనున్నారు. ఆత్రేయపురం లాకులు తాడిపూడి వంతెన పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దారు శుక్రవారం సాయంత్రం ఆర్డీవో శ్రీకర్ పరిశీలించారు.

## సహకార ఉద్యోగులకు జీవో నెంబర్ 36 పేస్కేల్ అమలు చేయాలి

### - 2019 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** సహకార రంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ డీసీసీబి బ్యాంకు వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. జీవో నెంబర్ 36 ప్రకారం పే స్కేల్ అందరికీ అమలు చేయాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఈఓ ఆర్.వి.నరసింహారావుకి వినతిపత్రం అందించారు. అనంతరం నాగమల్లితోట జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తోట వెంకటరామయ్య, రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు కే.ఆదినారాయణ, కోనసీమ జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కే.వి.వి. సత్యనారాయణ, జిఓ నెంబర్ 36 ప్రకారం వేతన సవరణ వెంటనే చెయ్యాలని, ఉద్యోగుల వయోపరిమితి 62 సంవత్సరాలు పెంచాలని, 2019 తరువాత నియమించిన ఉద్యోగులను కొనసాగించాలని,వారికి మెడికల్ ఇన్సూరెన్స్ వర్తింప చెయ్యాలని, గ్రాట్యుటీ చట్టప్రకారం చెల్లించాలని, కంప్యూటరీకరణలో ఇబ్బందులు, పనివత్తిడి తగ్గించాలని, డిఎల్‌ఎస్‌ఎఫ్ ఏర్పాటు చెయ్యాలనే తదితర డిమాండ్లపై రాష్ట్ర వ్యాప్తధర్నా చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్తమంలో ఎస్.నరసరాజు, జి.అప్పలరాజు, మేడిచర్ల రామలింగేశ్వరరావు, కుంపట్ల అయ్యప్ప నాయుడు, మట్టపర్తి జయరామ్, టి.సోమన్న, బి.లీలాకృష్ణ, సీఐటీయూ నాయకులు పలివెల వీరబాబు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వారి ఆలయాల్లో ఉత్తర ద్వారా దర్శనాలు

### - అధిక సంఖ్యలో హాజరైన భక్తులు






**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో శుక్రవారం ఉత్తర ద్వారా దర్శనాలు భక్తులు పెద్ద సంఖ్యలో చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవిందగిరిపై తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించి నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి దివ్య క్షేత్రంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. సామర్లకోట భక్తులు కొణతాల సుధాకర్, అప్పాజీ, కుటుంబ సభ్యులు వైకుంఠ ఏకాదశి మరియు శుక్రవారం అభిషేకం సందర్భంగా సామర్లకోట భక్తులు మేల్‌చాట్ వస్త్ర సమర్పణ చేసారని ఆలయ అధికారి నారాయణరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవక బృందం సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి మాట్లాడుతూ దాతలు భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారని తెలిపారు. తిరుమల లడ్డూ ప్రసాదం భక్తులకు విక్రయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులకు, వేదపండితులు సిబ్బంది, దాతలకు కృతజ్ఞతలు తెలియచేసారు.

**నారాయణగిరిపై :** రంపచోడవరం నారాయణగిరిపై వేంచేసిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం దంపతులు, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి అద్దంకి వేంకటేశ్వరరావు శాస్త్రోక్తంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రంపచోడవరం ధర్మ ప్రచార భక్తమండలి సమన్వయకర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి ఆధ్వర్యంలోసేవాకార్యక్రమాలు నిర్వహించారు.

## వివేకానందలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు ఈరోజు ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు పలు సంప్రదాయ దుస్తులు ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించి ముగ్గులతో అలంకరించారు. భోగి మంట వేసి సంబరాలు జరిపారు. రంగు రంగు గాలిపటాలు తయారు చేసి ఎగురవేసారు. డూ డూ బసవన్న వేషధారణలతో విద్యార్థులు అలరించారు. చెరుకు గెడలతో, గొబ్బమ్మలతో అలంకరించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశేషాలు తెలియజేసారు. భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించి ఆచరించాలన్నారు. పండుగలు అన్నింటి కన్నా మకర సంక్రాంతి పెద్ద పండుగ అని వివరించారు. ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు .పిల్లలు సంక్రాంతి సెలవులను చక్కగా గడుపుకోవాలని ఆశాభావం తెలియజేశారు. సంక్రాంతి పురస్కరించుకుని నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు రాజ్యాంగ పుస్తకాలు, పలు బహుమతులు అందించారు. వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీని వినియోగించుకుని రాష్ట్రంలో అన్ని వృత్తుల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** టెక్నాలజీని వినియోగించుకుని రాష్ట్రంలో అన్ని వృత్తుల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సూరపనేని చిన్ని తెలిపారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు ఫేస్ వన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురపనేని చిన్ని మాట్లాడుతూ చేతి వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని సంకల్పంతో సర్వీస్ ప్రొవైడర్స్ యాప్ ను ప్రవేశపెట్టి దీని ద్వారా అన్ని చేతివృత్తుల వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రతి సభ్యులు తమ వృత్తులను తమ పేర్లను యాప్ ద్వారా నమోదు చేయించుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్ భారతీయ జనతా పార్టీ నాయకులు గంద్రోతు పవన్, మెప్మా సి ఓ లు, ఆర్పీలు వివిధ వృత్తిదారులు పాల్గొన్నారు.

# చెత్తచెదారం, చెదలతో నిండిన పెరవలి ఎంపీడీవో కార్యాలయ గదులు

-కార్యాలయ ఆవరణ గదులు పరిశీలించిన కూటమి నాయకులు
-ఒక పత్రికలో అధికారులపై వచ్చిన తప్పుడు వార్తలను ఖండించిన కూటమి నాయకులు

**పెరవలి, మేజర్ న్యూస్ :** చెత్త కుప్పలకు నిలయంగా చెదపుట్టలకు అడ్డాగా ఎటు చూసినా చెదలు, పనికిరాని చెత్త వ్యర్థాలతో నిండిన పెరవలి ఎంపీడీవో ఆఫీస్ గదులు. ఇది ఎవరి నిర్లక్ష్యం దీనికి పరిష్కారం ఏమిటి కూటమి నాయకుల ప్రశ్న? చెత్తాచెదారాలతో నిండిన పెరవలి ఎంపీడీవో ఆఫీస్ గదులు పరిసరాలను జనవరి 9వ తేదీ గురువారం సాయంత్రం పెరవలి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కూటమి నాయకులు పరిశీలించారు. ఇటీవల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రతీ నూతన ప్రభుత్వం రాగానే ముందుగా చేపట్టేది ఉద్యోగుల బదిలీలు అందులో భాగంగానే పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు బదిలీలు అవడం అలాగే కూటమి నాయకులు మండల పరిషత్ కార్యాలయానికి రాకపోకలు సాగించడం సర్వసాధారణమే.. మండలాన్నే అభివృద్ధి చేసే మండల కార్యాలయ గదులే చెదపుట్టలకు అడ్డాగా ఉండడం ఏమిటని పనిచేసే కార్యాలయాన్ని ఈ విధంగా పట్టించుకోకుండా వదిలేయడం సబబు కాదని గత పాలకులు గత అధికారుల నిర్లక్ష్యం వలన ఎటు చూసినా చెదలు పనికిరాని చెత్త వ్యర్థాలతో కార్యాలయ గదులు ఉండడం చాలా దారుణమని వీలైనంత



త్వరగా కార్యాలయ గదులు శుభ్రపరచాలని ఇంతగా చెదలు పట్టి చెడిపోయిన కాగితాలను సామాన్లు తొలగించి ఇప్పటికైనా చదలబారిన పడకుండా ముఖ్యమైన ఫైల్స్ ను భద్రపరిచాలని కూటమి నాయకులు అధికారులను కోరడంతో ప్రజాప్రతినిధులకు మరియు సామాన్య ప్రజలకు మండల కార్యాలయం మరింత శుభ్రంగా అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో కార్యాలయ గదులు శుభ్రం చేస్తున్న పనికి అధికారులపై బురద జల్లి భయపెట్టే విధంగా పాత సామాన్లు అమ్ముకున్నారని పాత రికార్డులను దహనం చేశారని ఒక పత్రికలో తప్పుడు వార్తలు రాస్తున్నారు. అసలు ప్రభుత్వ రికార్డులు ఎవరు తగలబెడతారు గత ప్రభుత్వంలో తప్పుడు పనులు చేసి ఉంటే ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి కొత్తపాలకులకు ప్రభుత్వానికి భయపడి గత పాలకులు గత అధికారులు కలిసి పాత రికార్డులను తగలబెడతారు అంతేగాని కొత్తగా విధుల్లోకి చేరిన అధికారులకు పాత ప్రభుత్వ రికార్డులను దహనం చేయవలసిన అవసరం ఏముంటుంది. ప్రజలు ఆలోచించాలి! ఇది అంతా ఒక పథకరచన ప్రకారం చేస్తున్నారని మహా అయితే 10 వేలు కూడా ఖరీదు చేయని పాత డబ్బారేకులు చెదపట్టిన పేపర్లు అమ్ముకోవాల్సిన అవసరం ఏముంటుందని పట్టపగలు జరిగిన విషయాన్ని ఈ విధంగా అధికారులపై నెట్టి వక్రీకరించి ఒక పత్రికలో తప్పుడు వార్తలు రాయడం చాలా అమానుషం! అని కూటమి నాయకులు ఖండించారు.అలాగే ఇటువంటి తప్పుడు వార్తలకు భయపడి వెనక్కి తగ్గవద్దని అధికారులకు ధైర్యం చెప్పారు అవసరమైతే మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లి ఉన్నతాధికారుల అనుమతులు ఇప్పిస్తామని ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యాలయాన్ని అభివృద్ధి పరచాలని అందుకు మా నుండి మా ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అధికారులకు ఎప్పుడు ఉంటాయని కూటమి నాయకులు అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల వెంకట రామకృష్ణమ్మ (శ్రీను) , మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి, సలాది కృష్ణమూర్తి, నందిప శ్రీనివాస్ చక్రవర్తి, నీటి సంఘం అధ్యక్షులు నల్ల సురేంద్ర, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు చిట్టూరి వెంకటనారాయణ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి




**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** జవహర్ నవోదయ విద్యాలయ పెద్దాపురం నందు 6వ తరగతిలో ప్రవేశ పరీక్షకు ఈ నెల 18వ తేది శనివారం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 37 కేంద్రాలలో జరుగుతుందని, కాకినాడ జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు, కోనసీమ జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలు, తూర్పుగోదావరి జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు, ఈ పరీక్ష కొరకు కేటాయించడం జరిగిందని, మొత్తం 8971 మంది అభ్యర్థులు ఈ పరీక్ష వ్రాయనున్నారని, 18వ తేది ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ పరీక్షకు ఒక గంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలనిఅందుకుగానుnavodaya.gov.in, cbseitms .nic.in వెబ్‌సైట్ నుండి అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టినతేది ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. సమస్యలకు, సందేహాలకు 9441008830, 9440419142, 9247829557,9100678034, 9440554832, నెంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య కోరారు.

### ఎక్సైజ్ దాడులలో 800 లీ.బెల్లపు ఊట ధ్వంసం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దాపురం సర్కిల్ పరిధిలోని జగ్గంపేట మండలంలోని నరేంద్రపట్నం గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 800 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ముక్కోటి వైభవం, ప్రముఖుల దర్శనం అరుదైన ఘట్టం..

-ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకున్న టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీవారి ఆలయంలో ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. గోవింద నామ స్మరణ తో భక్తులు తరలి వస్తున్నారు. దర్శనం కోసం భారీగా భక్తులు బారులు తీరారు. స్వామి వారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన తరువాత భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. పలువురు ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, నెహ్రూ మనవడు జ్యోతుల అనీష్ నెహ్రూ, జ్యోతుల నెహ్రూకుమార్తె అల్లుడు తోటసునీత సర్వారాయుడు దంపతులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శనం చేసుకున్నారు,బంగారు వాకిలిలోని బంగారు రథాన్ని కూడా దర్శించుకున్నారు.ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పది రోజుల పాటు ఉత్తర ద్వార దర్శకం కల్పిస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది అని దర్శనం కోసం ఏర్పాటు చేసిన టోకెన్ల కేంద్రం లో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు అని ఆ విషాద ఘటన చాలా బాధాకరమని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు. తిరుమలలో ఈ తెల్లవారు జామున స్వామి వారికి ముందుగా ఏకాంత పూజలు చేశారు. తర్వాత అభిషేకం సేవ నిర్వహించి ఆ తర్వాత ఉదయం 3.45 కి భక్తులను స్వామి వారి దర్శనానికి అనుమతి ఇచ్చారని. దీంతో, భక్తులు సాక్షాత్తూ శ్రీ మహా విష్ణువును వైకుంఠంలో చూసిన అనిర్వచనీయ ఆనందాన్ని సొంతం చేసుకున్నారని ప్రపంచ మానవాళి అందర్నీ ఆయన కరుణాకటాక్షాలతో ఆశీర్వదించాలని నెహ్రూ కోరారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా జగ్గంపేట నియోజక వర్గం గండేపల్లి మండలం తాళ్లూరు జీయన్న స్వామి ఆలయం నందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రమేష్ గారిని వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఏకాదశి సందర్భంగా స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.

### ఎర్నమ్మ ఇసుక ర్యాంపును పరిశీలించిన ఆర్డీవో



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** డివిజన్ పరిధిలోని అన్ని ఇసుక ర్యాంపులు ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ సక్రమంగా నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత పేర్కొన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ఎర్నమ్మ ఇసుక ర్యాంపు ను ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ కొవ్వూరు పరిధిలోని పడవ లపై ఇసుక తవ్వే ర్యాంపులలో, కొన్ని ర్యాంపులు మినహా మిగిలిన రాంపులకు రెన్యువల్ చేయడం జరిగిందని అన్నారు.

ర్యాంపులలో అధిక ధరలను నియంత్రించడం జరిగిందని ఎవరైనా అధిక ధరలు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పుమన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ ఇసుక ర్యాంపుల నిర్వహణ జరిపించాలని తెలిపారు.

## రాష్ట్రం, దేశం గర్వించదగ్గ రీతిలో

# సిఆర్‌సి సంక్రాంతి సంబరాలు

**- బండారు సత్యానందరావు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రం, దేశం గర్వించదగ్గ రీతిలో సంక్రాంతి సంబరాలు సిఆర్‌సివారు నిర్వహించడం మన ప్రాంతంవారు గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన రావులపాలెం అక్షర థియేటర్‌లో నిర్వహించిన ప్రోమో రిలీజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు.ముందుగా సిఆర్‌సి సంక్రాంతి పండుగ సంబరాలు ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు అనే బ్రోచర్ ను విడుదల చేసి థియేటర్‌లో ప్రోమో రిలీజ్ చేసి వీక్షించారు. అనంతరం వీరు మాట్లాడుతూ మెట్రోపాలిటన్ సిటీలలో నిర్వహించే ప్రోగ్రామును రావులపాలెం లాంటి చిన్న పట్టణంలో నిర్వహించడం చాల గొప్ప విషయం అని, ఈ ప్రాంత వాసులుగా మన అందరం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. మొన్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు, ఇప్పుడు అరు రోజులపాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం, అందు వివిధ కళలు దేశ సంస్కృతి సంప్రదాయాలు ఇనుమడింపజేసే విధంగా జరిపించడం, మెట్రోపాలిటన్ సిటీ స్థాయిలో ప్రదర్శించే విభిన్న ప్రతిభ శిఖరాలుగా నిలిచే ప్రదర్శనలు ఇక్కడ నిర్వహించే ఏర్పాటు చేయడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. అలాగే ఆత్రేయపురంలో మూడు రోజులపాటు డ్రాగన్ పడవ పోటీలు, గాలి పటాలు ఎగురవేయడం, ఈతల పోటీలు నిర్వహిస్తున్నామని,అవికూడా కేరళతరహా సంస్కృతిని ప్రతిబింబించే విధంగా చూపరులను ఆకట్టుకునే స్థాయిలో నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ వీక్షించాలని కోరారు. అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యూట్యూబర్స్ కూడా ఈ కార్యక్రమం ప్రమోషన్‌లో భాగంగా ఉన్నందుకు అభినందిస్తూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి రూపశిల్పి విక్టరీ వెంకట రెడ్డి, అధ్యక్షులు నాగమోహన్ రెడ్డి, కార్యదర్శి అశోక్ రెడ్డి, సిఆర్‌సి డైరెక్టర్లు, నాయకులు కె.వి.సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామారావు, జక్కంపూడి వెంకటేశస్వామి, దాట్ల రాకేష్ వర్మ, పెచ్చెట్టి చిన్నారావు, నందం కాశీ, రాచకొండ శ్రీనివాస్, పడాల బులి కొండారెడ్డి, నందం సత్యనారాయణ, వీళ్ళ మారుతీ, కొవ్వూరి జగన్నాథ రెడ్డి, చిన్నం శ్రీనివాస్ రెడ్డి, సిద్దంశెట్టి శ్రీనివాస్,పడాల శ్రీనివాస్ రెడ్డి, సాధనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జెఎన్టీయుకెలో "గణిత వ్యూహాలపై ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రామ్"



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో అలూమ్ని ఆడిటోరియం నందు గణిత ఉపాధ్యాయులకు కాకినాడ జిల్లా పాఠశాల విద్యా శాఖ మరియు కాకినాడలోని ఆంధ్రప్రదేశ్ మ్యాథ్స్ ఫోరం (ఏపిఎంఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో "గణిత వ్యూహాలపై ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రామ్" నిర్వహించారు. ఏపి మ్యాథ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కె.జోగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్, సర్వశిక్షాభియాన్ కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ (సిఎంఒ) సిహెచ్.నాగేశ్వరరావు, ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, ఏపిఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు టిఎస్‌విఎస్‌ఎన్.మూర్తి, ఏపిఎంఎఫ్ గౌరవ సలహాదారులు కె.మల్లిఖార్జున రెడ్డి, గణితావధానులు టి.సాయిరామకృష్ణ, పి.రవిశంకర్‌లు విచ్చేశారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి మొదటి గురువు గణిత ఉపాధ్యాయుడేనన్నారు. మనం చేసే ప్రతీ పనిలోను గణితం భాగమై ఉంటుందని, ప్రపంచంలోని వివిధ విభాగాలలో ఎన్ని కోర్సులు ఉన్నా గణితం లేకుండా ఏ కోర్సు ఉండదన్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ (స్టెమ్) కోర్సులలో కూడా గణితం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. గణితాన్ని అప్లికేషన్స్ వైపు తీసుకువెళ్తే చాలా అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. దేశంలోని ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాలలో గణిత ప్రమాణాలు చాలా ఉన్నతంగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు గణితం పట్ల భయం పోగొట్టేందుకు ఏపిఎంఎఫ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా బాగున్నాయన్నారు. రిసోర్స్‌పర్సన్‌లు మాట్లాడుతూ గణితంలో పురోగతి సాధిస్తే విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని, దీనికి గణిత ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. గణితం బోధించేటపుడు ఉపాధ్యాయులు పాటించాల్సిన చిట్కాలు, ప్రశ్నాపత్రం రూపకల్పన, జవాబు పత్రం మూల్యాంకనం, 10వ తరగతిలో విద్యార్థులు గణితంలో నూరు శాతం మార్కులు సాధించేందుకు అవలంభించాల్సిన అంశాలను ఉపాధ్యాయులకు విశదీకరించారు.ఈ కార్యక్రమంలో గణితావధానులు, జిల్లాలోని గణిత ఉపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో ఉపాధికి అవకాశాలు - ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో రోజురోజుకీ వ్యాపారాలు పెంచుకునే అవకాశం కలిగి ఉందని అందువల్ల ఇక్కడ వ్యాపారాలు చేసేందుకు ఎంతో అనువని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. శుక్రవారం మెయిన్ రోడ్డు దగ్గరలోని తిరుపతి భీమాస్ శాఖాహార భోజనశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ ప్రశాంతకు కాకినాడ మారుపేరని ఇక్కడ వివిధ రకాల వ్యాపారులు చేపట్టిన వారు ఎంతో సంతోషకరంగా ఉంటారన్నారు బీమాస్ సంస్థ మరిన్ని వ్యాపార అభివృద్ధి చెందాలని తద్వారా పలువురుకు ఉపాధి లభించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీపీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద సరస్వతి మాట్లాడుతూ కాకినాడ నగరంలో వ్యాపార అభివృద్ధికి నగర ప్రజలు సహకార అందించాలని కోరారు. దిన దిన వ్యాపార అభివృద్ధి జరగాలని స్వామీజీ వారిని ఆశీర్వదించారు. ఈ తరహా వ్యాపార రంగంలో వారు నాలుగు తరాల నుంచి ఉన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్రంధి బాబ్జి, అరిగెల శ్రీనివాసరావు, మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, పాబోలు పున్నయ్య యాజమాన్యం పసలపూడి గోపాలకృష్ణ, పసలపూడి మోహన్, కొత్త కిషోర్, హరిహరనాథ్, ఈశ్వర రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రీమ్స్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు...



**ధవళేశ్వరం,మేజర్ న్యూస్ :** సంక్రాంతి ముందే వచ్చిందా అన్న చందంగా ధవళేశ్వరం లోని డ్రీమ్స్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.. భోగి మంటలు, రంగవల్లులు, గోదాదేవి, హరిదాసు వేషధారణలు, బొమ్మల కొలువు, గంగిరెద్దుల హడావిడితో డ్రీమ్స్ స్కూల్ లో సంక్రాంతి వేడుకలు వైభవంగా జరిగాయి. వివిధ బొమ్మలతో విద్యార్థులు బొమ్మల కొలువును అందంగా తీర్చిదిద్దారు హరిదాసు, సాంప్రదాయ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. రంగవల్లులను అందంగా తీర్చిదిద్ది గొబ్బెమ్మలను పెట్టారు. భోగి మంటలు వేసి దాని చుట్టూ విద్యార్థులు కోలాటం ఆడారు. ఆడుతూ పాడుతూ పల్లెల్లో జరిగే పండుగ వాతావరణన్ని ప్రతిబింబించారు. విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.విద్యార్థులకు ఉపాధ్యాయులు భోగి పళ్ళు పోశారు మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసేందుకు సంక్రాంతి వేడుకలు నిర్వహించినట్లు డ్రీమ్స్ విద్యాసంస్థల చైర్మన్ అంగర రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఎస్ సంధ్యా కుమారి, ఎన్ దీపిక, జి విమల రోజి, కే లలితాదేవి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## ముక్కోటి ఏకాదశి పర్వదినాన స్వామివారి ఉత్తర ద్వార దర్శనం



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులకు సకల పాపంలో తొలుగుతాయని శాస్త్రాలను ఘోషిస్తున్నాయని అర్చకులు గోవర్ధనపు శ్రీనివాసమూర్తి తెలిపారు.శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కొవ్వూరు పట్టణంలోని పాత ఊరు నందు వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వరద గోపాల స్వామి ఆలయం నందు స్వామి వారు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు భక్తులు వేకువజామునుండే అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు ఆలయం నందు తీర్థ ప్రసాదములను వితరణ చేశారు. అనంతరం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు.

## అతి వేగంగా నడుపుతున్న ట్రాక్టర్లు

-సంక్రాంతి నేపథ్యంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీ
-భయాందోళనలో ప్రజలు పట్టించుకోని అధికారులు



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** కొత్తపేటలో ట్రాక్టర్లు అతివేగంతో నడుపుతున్నారు.ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయందోళనకు గురి అవుతున్నారు.ప్రభుత్వం ట్రాక్టర్ పై ఉచితంగా ఇసుక తీసుకుని వెళ్ళడానికి అనుమతి ఇవ్వడంతో రోడ్డుపై ఇసుక ట్రాక్టర్ల సంఖ్య ఎక్కువైయింది.దీంతో మైనర్లు డ్రైవర్లగా మారుతున్నారు.అంతేకాకుండా కండీషన్లో లేని ట్రాక్టర్లు కూడా రోడ్డెక్కుతున్నాయి.ట్రిప్పులు ఎక్కువ వేయాలన్నా కంగారులో అతివేగంగా ట్రాక్టర్లు నడుపుతున్నారు.ఇటీవలే జరుగుతున్న ప్రమాదాలు అందుకు ఉదాహరణ.వేగంగా వెళుతున్న ట్రాక్టర్లను అదుపు చేయటంలో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కనుక వేగాన్ని నియంత్రించవలసి ఉందని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే కోనసీమలో సంక్రాంతి సందడి మొదలైంది.దూర ప్రాంతాల ఉన్నవారు ఊర్లకు విచ్చేయడంతో జన సందడి అధికంగా ఉంటుంది.ట్రాఫిక్ సమస్య కూడా పెరిగింది.ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై పోలీసులు చర్యలు చేపట్టవలసి ఉంది.అతివేగంగా నడుస్తున్న ట్రాక్టర్ల వేగాన్ని నియంత్రించాలి.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు చేపడితే మంచిదని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.కనుక దీనిపై స్పందించి పోలీసు వారు ట్రాఫిక్ ఆంక్షలు విధించి చర్యలు చేపట్టవలసినదిగా పలువురు కోరుతున్నారు.

## బడుగువానిలంకలో ఓహెచ్ఎస్ఆర్ట్యాంక్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్



**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** బడుగువాని లంక గ్రామంలో ఇంటింటికీ కుళాయి పథకంలో భాగంగా 39.60 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఓ హెచ్ఎస్ ఆర్ ట్యాంక్ (వాటర్ ట్యాంక్)కు కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోష్ పెంచిన యువత - ఉత్సాహంగా ఆదిత్య కలర్స్




**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో నిర్వహిస్తున్న యువజనోత్సవాలు రెండవ రోజు మరింత జోష్‌గా సాగాయి.. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.. విద్యార్థులు నృత్యాలతో చలికి సైతం చెమటలు పట్టేలా విద్యార్థులు ఉర్రూతలు ఊగించాయి. విదేశీ విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ షో లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో ఎంతో చూడముచ్చటగా ఉన్నారు. విద్యార్థినిల సంప్రదాయ నృత్యాలు మనసును కట్టిపడేశాయి. నవ్వులు పూయించిన స్కిట్ లు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.స్పోర్ట్స్ అండ్ గేమ్స్ : మహిళలు,పురుషుల విభాగంలో 800 మీటర్ల పరుగు పందెం లో పురుషుల విభాగంలో కె.ఎల్ యూనివర్సిటీ మహిళలవిభాగంలో ఆదిత్య యూనివర్సిటీ ప్రథమ స్థానంలో నిలిచాయి. కబడ్డీ,వాలీ బాల్, ఫుట్ బాల్ త్రో బాల్ విభాగంలో పోటీలు హోరా హోరీ గా సాగాయి.. వివిధ విభాగాలలో గెలుపొందిన విజేతలకు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.ఎం.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఏ. రమేష్,వివిధ విభాగాల డీన్స్ బహుమతులు అందజేశారు.


# కనీస వసతులు కరువైన 'హిందూ స్మశాన వాటిక'

### - పట్టించుకోని పాలకులు
### - గ్రామస్తులు ఆవేదన



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రధాన కేంద్రమైన రంపచోడవరంలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి గురించి పాలకులు ఎవరూ పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు అవేదన చెందుతున్నారు. రంప వెళ్ళే రహదారిలో సీతపల్లి వాగు చెంతనే ఉన్న హిందూ స్మశాన వాటిక భూమి తుప్పలతో అపరిశుభ్రమైన వాతావరణంలో ఉండడం, కనీస సౌకర్యాలు లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలు హిందూ స్మశాన వాటిక కు కేటాయించిన భూమి ఎంతో తెలియకపోగా, ఇప్పటి వరకు హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేయడానికి విడుదలైన నిధులు ఎంతో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి చేపట్టిన పనులు పూర్తి కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ రంపచోడవరంలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి విషయంలో ఎటువంటి మార్పు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఐదు దశాబ్దాల క్రితం సుమారు 1,500 జనాభా ఉన్న రంపచోడవరం ప్రస్తుతం సుమారు 20వేలు జనాభాకు పెరిగినా గ్రామ అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు మాత్రం మెరుగుపడడంలేదు. గత మూడు దశాబ్దాలుగా ఎందరో గ్రామస్తులు స్వర్గస్తులై చివరి మజిలీకి చేరుకున్న సందర్భంలో హిందూ స్మశాన వాటికకు వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు వెళ్లిన ప్రతిసారీ అందరూ స్మశాన వాటిక అభివృద్ధి గురించి అనే మాట ఏమిటంటే ఎప్పటికీ ఇంతేనా అని. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో కంటి తుడుపుగా కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపించలేకపోతున్నారు. మృతదేహాన్ని దహనం చేయడానికి గతంలో నిర్మించిన షెల్టర్ నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఒక మృతదేహాన్ని దహనం చేయడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వ అధికారులు హిందూ స్మశాన వాటిక లో కనీస వసతుల కోసం దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. రంపచోడవరం గ్రామంలో ఉన్న హిందూ స్మశాన వాటిక అసలు విస్తీర్ణం ఎంత? గతంలో గ్రామస్తులు కొందరు ముందుకు వచ్చి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల నిధులుతో అభివృద్ధి చేసినప్పుడు వచ్చిన సొమ్ము ఎంత ? ఎంత ఖర్చు పెట్టారు అనే విషయం ఈరోజుకు కూడా గ్రామస్తులకు తెలియదు. అసలు ఇప్పుడు ఉన్న స్మశాన వాటిక అసలు స్మశాన వాటిక కాదా ? ఇప్పుడు ఉన్న స్మశానవాటిక రెవిన్యూ రికార్డుల ప్రకారం 53/2 సంకురు సీతమ్మ పేరు మీద ఉన్న భూమి అని చూపిస్తుంది. అసలు హిందు స్మశాన వాటిక 53/1బిలో ఉంది. అది కబ్జాలో ఉన్నట్టు సమాచారం. ఆ కబ్జా నుంచి హిందు స్మశాన వాటిక స్వాధీనం చేసుకొని, పాత, కొత్త స్మశాన భూమి కలిపి అభివృద్ధి చెయ్యాలి. ఆ దిశగా రంపచోడవరం గ్రామంలో ఉన్న హిందువులు, గ్రామ పంచాయితీ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జడ్డంగి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శిరీష దేవి దంపతులు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** ముక్కోటి ఏకాదశి/వైకుంఠ ఏకాదశి పర్వదినం పరిష్కరించుకొని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతులు మండలం లోనిజడ్డంగి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజా కార్యక్రమం లో పాల్గొనగా పురోహితులు ఈ బాగున్నారామని నరసింహ మూర్తిప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలానే ముక్కోటి ఏకాదశి సందర్భంగారాజవొమ్మంగి కళ్యాణి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనం, లక్ష తులసి దళాలతో పూజలు సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సొసైటి అధ్యక్షులు గణజాల తాతారావ్,వాసంసెట్టి గంగాధర్, చిలకచర్ల వీరబాబు,కంఠపురెడ్డి వీరబాబు,కోపూరిరత్నం,రేలంగి శ్రీను,చిన్నమ్ము లు, కాళ్ళకూరి సాయి,మార్నీడి రామచక్రం, కాళ్ళకూరి రాంబాబు, గణజాల నారాయణరావు,తోట వీరబాబు,కాకరపల్లి శ్రీను, గణజాల నాగు,వీరమల్ల సత్యనారాయణ,ఉంగరాల శ్రీను, గంగిరెడ్ల నాగబాబు,కుప్పిలి సత్తిబాబురెడ్డి,లక్ష్మి ,వల్లూరి మణికంఠ రవితేజ, అల్లూరి సత్యనారాయణ రాజు,కృష్ణ బివిఎస్ఎన్ గుప్తా, రాజవొమ్మంగి మండల ప్రజలు,ప్రజాప్రతినిధులు,సర్పంచ్ లు,ఎంపీటీసీలు, భక్తులు, కూటమి పార్టీల శ్రేణులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రతిభలో సాంప్రదాయంగా సంక్రాంతి సంబరాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట లోని ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో నేడు సంక్రాంతి సంబరాలు శుక్రవారం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సంబరాలకు పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వి.వి.జి. ప్రకాష్ పాఠశాల డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం పాఠశాల క్రీడా మైదానంలో భోగి మంటలు తో వేడుకలను ప్రారంభించారు. లక్ష్మీదేవి-విష్ణుమూర్తి వేషధారణలతో వచ్చిన చిన్నారులను భక్తి పూర్వకంగా సభావేదిక వద్దకు ఆహ్వానించి, వారిని ఆసీనులను గావించిన అనంతరం చిన్నారులకు భోగిపళ్ళుతో ప్రారంభించిన ఈ వేడుకలు విద్యార్థినీ-విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యం మరియు హరిదాసు నామస్మరణ, యువతుల గొబ్బెళ్ళు నాట్యం, సోదెమ్మ, గంగిరెద్దులవారు, బుడబుక్కల వేషధారణలు, సాంప్రదాయ నృత్య కార్యక్రమాలు, చిన్ననాటికలు అందర్నీ ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్. వి.వి. జి. ప్రకాష్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ- "చిన్నప్పటినుంచి విద్యార్థుల్లో సాంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవం కలిగించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం అన్ని పండుగల కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహిస్తామని, సాంప్రదాయాలు, విలువలు, క్రమశిక్షణల తో కూడిన విద్యను పొందిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలిచి మంచి పౌరులుగా తయారవ్వాలని, దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో కి తీసుకెళ్లాలని సందేశం ఇచ్చారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థినులకు, వారి తల్లులకు వేరువేరుగా నిర్వహించిన రంగవల్లికలు, విద్యార్థులకు నిర్వహించిన గాలిపటాలు, పోటీలలో గెలిచిన వారికి మరియు రామానుజన్ మ్యాథ్స్ కాంపిటీషను సైన్స్ ఫెయిర్ లలో ర్యాంకుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. తమకు అన్ని రకాలుగా సహాయ-సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. సునీత, వైస్- ప్రిన్సిపాల్ పి. శ్రీ గౌరి, ఉపాధ్యాయిని- ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఉత్సాహంతో కార్యక్రమాలను వీక్షించి ఆనంద పరవశులయ్యారు.

## ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలి

### -బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం



**ఆలమూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశలో వారు ఆశక్తి చూపిస్తున్న విధానాలకు ప్రోత్సహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. ఆలమూరు మండలం నర్సిపూడి శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్కూల్ డైరెక్టర్ కామిరెడ్డి గాంధీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రతిభగల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. శ్రీవిద్య పబ్లిక్ స్కూల్ కు చెందిన 9 మంది విద్యార్థులు ఇటీవల జాతీయ స్థాయిలో లీట్ గ్రూప్ నిర్వహించిన ప్రతిభ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చూపించారు. లీడ్ గ్రూప్ పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థినులతోపాటు ఇటీవల మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫేర్ లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను అభినందించి వారికి ప్రోత్సాహక బహుమతులను బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఏఎంసి మాజీ చైర్మన్ దునే స్వామి నాయుడు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సూరపు రెడ్డి సత్య, చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి, నాయకులు కొత్తపల్లి నగేష్, సలాది జయప్రకాష్ నారాయణ, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, తమ్మన భాస్కరరావు, పడాల అమ్మిరాజు, ఉండమట్ల బాలాజీ, ఉండమట్ల దుర్గ ప్రసాద్, చామకూరి శ్రీను, సయ్యపరాజు శ్రీనివాసరాజు, అడబాల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

### -డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి రక్త దానం చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన 63 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రటరీ, కాకినాడ ఐ ఆర్ సి ఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుగుణారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చు అని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు.18 సంవత్సరాలు నిండిన యువ స్త్రీ పురుషుల నుండి 65 సం.ల వయో వృద్ధుల వరకు వైద్య పరిక్షల అనంతరం రక్త దానానికి అర్హులు అని అన్నారు.అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు.బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గుతున్న ప్రతిసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తదానం చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, ప్రిన్సిపాల్స్ కె కరుణ, డి.బ్యూలా, మహమ్మద్ షాహిద్దీన్, సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,సురేఖ, ఎం శ్రీనివాసరావు అధ్యాపకులు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### రహదారుల అభివృద్దే లక్ష్యంగా

# కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే శిరీషదేవి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** రహదారులు అభివృద్దే లక్ష్యంగాకూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాలశిరీష దేవి అన్నారు. మండలంలోనికి మ్మలిగెడ్డ,లొదొడ్డి గ్రామాలలో రహదారి పనులకు భూమి పూజ చేశారు. అలానేవట్టిగడ్డ గ్రామంలో గోకులాన్ని ఎమ్మెల్యే శిరీష దేవి భాస్కర్ ప్రారంభించారు.కిమ్మలిగడ్డ నుండి ముర్ల వారి వీధి వరకు ఆరు కిలోమీటర్లు బీటీ రోడ్ నిమిత్తం 3 కోట్ల 50 లక్షలు అలానే లోదొడ్డి నుండి కిండంగి వరకు 3.5కిలోమీటర్ల మేర 1.75 లక్షలు వ్యయ్యం తో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికిఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా 30 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత సిఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నెట్టేశారని వాటి నుండి రాష్ట్రాన్ని కాపాడుకుంటూ ఒక పక్క సంక్షేమం మరో ప్రక్క అభివృద్ధికి పాటు పడటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్, రహదారుల్లో ఏర్పడినగుంటలు పూడ్చడం, కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఒంటి పథకాలు అమలుచేయడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను దప దపాలుగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అలానే భర్త మృతి చెందిన మహిళలకు నెల రోజుల్లోనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, 2 నెలలు పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో మూడు నెలల పెన్షన్ ఒకే సారి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అలానే ప్రభుత్వం ప్రజా సంక్షేమమే కాకుండా పశు సంరక్షణకు కూడా అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి 30 మినీ గోశాలలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి కులాయి, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందని రాబోయే రోజుల్లో మీ అందరూ సహాయ సహకారా లతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, గొల్లపూడి పెద్దిరాజు, లక్ష్మీ దుర్గ, రమణి, ముప్పన కేశవ్, గణజాల తాతారావు, సావిత్రి,లోతా రామారావు, చంద్రు లోవ లక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, లోకేష్,జాన్ బాబు,లోతా లక్ష్మణ్ రావు, సి.హెచ్ అప్పారావు, సత్యనారాయణ, ఏపీఓ సురేష్ కుమార్, కిషోర్, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

### ఎంఎస్ఓ పేరు మీద వసూళ్లకు


# పాల్పడిన సత్యానందంపై ఫిర్యాదు



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** సామర్లకోట మండలంలోని ఎండియు ఆపరేటర్ల సంఘ ప్రెసిడెంట్ మండల సివిల్ సప్లై అధికారి పేరు మీద అక్రమ వసూలు పాల్పడినట్లు ఫిర్యాదులు రావడంతో జిల్లా సివిల్ సప్లై అధికారికి ఫిర్యాదు చేసినట్లు సామర్లకోట తాసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు మండల సివిల్ సప్లై అధికారి కమల కుమారి పేరు మీద డబ్బులు అడిగినట్లుగా ఎం డి యు ఆపరేటర్ లు ఇవ్వాలని ప్రెసిడెంట్ సత్యానందం డబ్బులు వసూలు చేస్తున్నట్లు నిన్ననే తమ దృష్టికి వచ్చిందని తాసిల్దార్ తెలిపారు ఈ విషయంలో ఎంఎస్ఓ కమల కుమారి తనకు తెలియకుండానే తన పేరు మీద వసూళ్లకు పాల్పడిన ఎండియూ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు సత్యానందం పై తాసిల్దార్ కు మరియు జిల్లా సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ నేపథ్యంలో తాసిల్దారు సత్యానంద సత్యానందమును విచారించగా ఎండియు ఆపరేటర్లు అసోసియేషన్ తరపున క్రిస్మస్ మరియు జనవరి ఒకటో తేదీన అధికారులకు సత్కారం చేసిన కారణంగా ఖర్చు లేని కారణంగా ప్రతి ఆపరేటర్ 200 చొప్పున చొప్పున సొమ్ములు అడిగిన మాట వాస్తవమేనని తెలిపారు అయితే ఎమ్మెస్ ఓ పేరు చెబితే తమకు సొమ్ములు త్వరగా వసూలు అవుతాయని ఉద్దేశంతో ఆమె పేరు ఉపయోగించినట్లు విచారణలో వెల్లడి అయినట్లు తెలిపారు వసూలు చేసిన సొమ్మును తిరిగి ఆపరేటర్లకు అప్పగించినట్లు తాసిల్దార్ తెలిపారు దీనిపై ఎండిఓ ఆపరేటర్ల ప్రెసిడెంట్ పై చర్యలు తీసుకోవడం కోసం కాకినాడ జిల్లా పౌరసరఫరాల అధికారి వారికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు సందర్భంగా ఎమ్మెస్ ఓ మాట్లాడుతూ తాను ఎవర్ని డబ్బులు అడిగినట్లుగా చేయలేదని ఆపరేటర్ల ప్రెసిడెంట్ తన పేరును ఉపయోగించడం పట్ల బాధాకరంగా ఉన్నట్లు తెలిపారు సమావేశంలో మండల సివిల్ సప్లై అధికారులు కుమారి పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు

### – భక్తులతో కిటకిటలాడిన వైష్ణవాలయాలు
### – ఉత్తర ద్వారం గుండా భగవంతున్ని దర్శించుకున్న భక్తులు



**అనపర్తి, మేజర్‌న్యూస్ :** మండలంలోని, గ్రామ గ్రామాన వైష్ణవ ఆలయాలన్ని శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. మార్గశిర మాసం శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రతికరమైనది. ఈ రోజుల్లో ధనుర్మాసం మొదలవుతుంది. ధనుర్మాసంలోనే వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వస్తుంది. సూర్యభగవానుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస ఏకాదశి వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారు. ఈ రోజున వైకుంఠలో ఉత్తర ద్వారాలు తెలుసుకుని ఉంటాయని, శ్రీమహావిష్ణువు గరుడ వాహనం పైన ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తారని శాస్త్రాలు చెబుతాయి.. అందుకే ఈ రోజున వైష్ణవాలయాలన్ని వైకుంఠాన్ని తలపించేలా ఉత్తర ద్వారాలు తెరుస్తారు. భక్తులు తెల్లవారుజాము నుండి ఉత్తర ద్వారం గుండా ఆలయంలోనికి వెళ్లి భగవంతుని దర్శించుకుంటారు. ఈరోజు ఉపవాసం ఉండి శ్రీమహావిష్ణువుని స్మరించుకుంటూ, విష్ణు సహస్రనామం పఠిస్తే విష్ణుమూర్తి అనుగ్రహం కలుగుతుందని భక్తుల ప్రగాఢనమ్మకం. మండలంలోని వైష్ణవ ఆలయాలకు భక్తులు తెల్లవారుజాము నుండి క్యూ కట్టారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఏ విధమైన సౌకర్యాలు కలగకుండా ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## ప్రభుత్వ వైఫల్యంతోనే తిరుపతిలో తొక్కిసలాట

### –పాలక మండలిని తక్షణం రద్దు చేయాలి

### – ఒమ్మి రఘురామ్



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ వైఫల్యంతోనే వైకుంఠ ద్వార దర్శన టికెట్ కౌంటర్ వద్ద త్రొక్కిసలాట జరిగి ఆరుగురు మృతి చెందారని, పదుల సంఖ్యలో క్షతగాత్రులు అయ్యారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లాబూత్ కమిటీల అధ్యక్షులు ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసమర్థ పాలనతో రాష్ట్ర ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని, ఈరోజు ప్రాణాలు కూడా కోల్పోతున్నారని అన్నారు. తిరుమల పవిత్రతను, కలియుగ దైవాన్ని రాజకీయానికి వాడుకొని గతంలో చాలా అపచారం చేసిందని ఇప్పుడు దాని పర్యవసానం అమాయక భక్తులు అనుభవిస్తున్నారని అన్నారు. టికెట్ కౌంటర్ వద్ద కనీస వసతులు కల్పించకపోవడం, తగినంత మంది పోలీసులను నియమించకపోవడం కూటమి ప్రభుత్వం, పాలకమండలి మరియు టిటిడి వైఫల్యం అని అన్నారు.చనిపోయిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.ఈ దుర్ఘటన మీద సింగల్ సిట్టింగ్ జడ్జితో విచారని జరిపి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని,భక్తుల ఆధ్యాత్మికత కన్నా భక్తితో వ్యాపారం చేసే నిర్ణయాలు తీసుకొని,పాలనలో వైఫల్యం చెందిన ప్రస్తుత పాలక మండలిని తక్షణం రద్దు చేయాలని, టిటిడి ఈఓ ని కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు పాలనలో అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోవడం పరిపాటి అయిందని, చంద్రబాబు పబ్లిసిటీకే విజనరీ అని పాలనలో ఆయన పెద్ద ఫెయిల్యూర్ అని విమర్శించారు.రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగిన జగన్మోహన్ రెడ్డి మీదకు తోయడం జగన్ మీద వారికున్న భయానికి నిదర్శనం అన్నారు.జగన్ నామ స్మరణమాని ప్రజలకు మేలు చేసి, వారి ప్రాణాలు కాపాడే పాలన చేయాలని సూచించారు.

## తూర్పు గోదావరి జిల్లా అధికారిక వెబ్సైట్లో ఈ- డిస్ట్రిక్ మేనేజర్' పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అర్హుల తాత్కాలిక జాబితా -కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 'ఈ- డిస్ట్రిక్ మేనేజర్' పోస్టుకు ఒప్పంద ప్రతిపాదికన పని చేసేందుకు అభ్యర్థుల నుంచి స్వీకరించిన వాటిలో దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హుల తాత్కాలిక జాబితా సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఆమేరకు అర్హుల తాత్కాలిక జాబితా రూపొందించి తూర్పు గోదావరి జిల్లా అధికారిక వెబ్సైటు లో పెట్టినట్లు తెలిపారు. ఈ అర్హుల తాత్కాలిక జాబితా పై ఏమైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే జనవరి 10 నుంచి 16వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కలెక్టరేట్లోని పరిపాలన అధి కారి విభాగంలో తగిన ఆధారాలతో సమర్పించాలని కోరడం జరిగింది. వాటిని పరిశీలించిన తర్వాత అర్హుల తుది, అనర్హుల జాబితాలు వెబ్సైట్లో మళ్లీ పొందుపరుస్తామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈలోగా ఎటువంటి ఫిర్యాదులు రానీ ఎడల ఆ జాబితాను అర్హత కలిగిన వాటిగా పరిగణనలోనికి తీసుకొవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఏడీబి రోడ్డు రహదారి మార్గాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్



**ఉమ్మడిగోదారిజిల్లాల సూర్యబ్యూరో :** రహదారి మార్గంలో ఎస్ రాజాపురం వద్ద జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. పనుల పురోగతిని ఉప ముఖ్యమంత్రికి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వివరించారు. తొలుత గన్నవరం విమానాశ్రయంవద్ద ఉప ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఏలూరు రేంజి డిఐజి – జీవివి అశోక్ కుమార్స్వాగతం పలికారు.

# ఆంక్షల చట్రంలో... సాగిన పవన్ కళ్యాణ్ పర్యటన

- **పోలీసులు అడ్డుకోవడంతో వెనుతిరిగిన కూటమి పార్టీల నేతలు**
- **జనసేన నేతలకు, జన సైనికులకు తప్పని భంగపాటు**
- **కింద పడి అస్వస్థతకు గురైన జనసేన నాయకురాలు చల్లా లక్ష్మి**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆంక్షల చట్రంలో స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటన కొనసాగింది. భద్రత పేరుతో అనేక రకాల ఆంక్షలు విధించడంతో కూటమి పార్టీల నేతలతో పాటు సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల పేరుతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముందస్తు సంక్రాంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదరు కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ హాజరు కావడంతో భద్రత పేరుతో పోలీసులు పలు రకాల ఆంక్షలు విధించారు. పట్టణంలో పలుచోట్ల ఎక్కడికి అక్కడ భారీ కేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను మళ్ళించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ట్రాఫిక్ ను మళ్ళించడంతో సామాన్య ప్రజలతో పాటు వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. సభ వేదిక వద్దకు వెళ్ళేందుకు జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమె కింద పడిపోయారు. తోటి జనసేన వీర మహిళలు అక్కడికి చేరుకొని సపర్యలు చేశారు. పోలీసులు ఆమెను నెట్టివేసారని జనసేన వీర మహిళలు ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడిన తమకు ఇక్కడ గౌరవం




లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది జనసేన నాయకులు, జన సైనికులకు, వీర మహిళలకు భంగపాటు తప్పలేదు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ తన అనుచరులతో సభ ప్రాంగణం ముఖ ద్వారం వద్దకు చేరుకోగానే పోలీసులు అడ్డుకుని అంతమంది లోపలకి అనుమతి లేదని కేవలం ఒక్కరు మాత్రమే వెళ్లాలని సూచించారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధినని తనను అడ్డుకోవడం సమంజసం కాదని వెళ్లిపోమంటే బయటకు వెళ్ళిపోతాను తప్ప ఇలా అడ్డుకోవడం వంటివి చేయవద్దని హితవు పలికారు. దాంతో అక్కడికి జెసి రాహుల్ మీనా చేరుకుని వర్మకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. వర్మ తోపాటు కొద్దీ మందికి మాత్రమే అనుమతి ఇవ్వడంతో సభా ప్రాంగణం వద్దకు వారు చేరుకున్నారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ బి. కృష్ణంరాజు మరి కొంతమంది బిజెపి నాయకులు అక్కడికి వచ్చారు. వారిని కూడా పోలీసులు అడ్డుకోవడంతో కేవలం కృష్ణంరాజు మాత్రమే సభా వేదిక వద్దకు వెళ్ళారు. మిగిలిన బీజేపీ నాయకులు అసంతృప్తితో వెనుతిరిగారు. పవన్ కి సమస్యలు చెప్పుకుంటే తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో వచ్చిన అర్జీదారులకు నిరాశ తప్పలేదు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని సైతం పోలీసులు అడ్డుకోవడంతో... వారు ఒకానొక దశలో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము జనసేన పార్టీకి చెందిన వారమని, పార్టీ కోసం పనిచేసి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, తమ అధినేతకు సమస్యలు చెప్పుకుందామని వస్తే పోలీసులు అడ్డుకోవడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన నాయకులు, జన సైనికులకు వీర మహిళలకు సైతం పవన్ కళ్యాణ్ పర్యటనలో బంగపాటు తప్పలేదు. వేదిక వద్దకు అనుమతించేందుకు నెంబర్లు కేటాయించినా... ఆ విధానం సక్రమంగా చివరి వరకు కొనసాగకపోవడంతో వారంతా బయటే వేచి ఉండాల్సి వచ్చింది.

## ఘనంగా ముగిసిన త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

**-ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు**



**అనపర్తి,మేజర్న్యూస్:** సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగవు తున్న నేటి తనంలో సంస్కృతి సాంప్రదాయాలను ప్రజలకు తెలియజేస్తూ గత ఎనిమిది రోజుల నుండి అనపర్తి గ్రామంలోని టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ శారదా సంగీత కళా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. చివరిరోజైన ఎనిమిదవ రోజు తేతల ఉపేంద్రరెడ్డి అనపర్తి పౌల్ట్రీస్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "శివశ్రీ నృత్యకళానికేతన్, శ్రీకాకుళం" గురువర్యులు నాట్యప్రవీణ డా.శ్రీకాంత్ రఘుపాత్రుని మరియు శిష్యబృందం వారిచే శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యరూపకాలైన గిరిజా కళ్యాణం, దశావతార రూపిణి, శ్రీనివాస కళ్యాణం, నారాయణ తీర్థుల తరంగం మొదలగు నృత్యాంశాలను ప్రేక్షకులకు నయనానంద కరంగా ప్రదర్శించి మెప్పించారు. వీరికి విద్వాన్ కుమార సూర్యనారాయణ విదుషి కరి యామిని కృష్ణ గాత్రంతో, నట్టువాంగంపై విద్వాన్ డా.శ్రీకాంత్ రఘుపాత్రునిగ మృదంగంపై విద్వాన్ ఎన్. ఫణికుమార్ వాయులీనంపై విద్వాన్ పి. ఆంజనేయులు, వేణువుతో విద్వాన్ ఎస్.కుమార్ బాబు సహకారాన్ని అందించారు. కార్యక్రమానంతరంశ్రీకాంత్ రఘు పాత్రుని వారి శిష్యబృందం మరియు సహవాద్యకరులను తేతల ఉపేంద్రరెడ్డి, తేతలి శ్రీసత్యసాయి రామారెడ్డి, శారదా సంగీత కళాసమితి సభ్యులు తదితరులు సన్మానించారు. గత ఎనిమిది రోజులుగా శ్రీశారదా సంగీత కళాసమితి ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ ఆరాధనోత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయని పలువురు వక్తలు, శ్రోతలు, ఆహూతులు కొనియాడారు. ఈనాటి కార్యక్రమంతో ఆరాధనోత్సవాలు ముగియడంతో వచ్చే సంవత్సరం కార్యక్రమాలకై ఆత్రుతతో ఎదురుచూస్తామని చెప్పారు. తేతలి శ్రీ సత్యసాయి రామారెడ్డి, ఎం.ఎస్ జనరల్ సర్జన్ అతిథిగా హాజరైన ఈ కార్యక్రమానంతరం కీ.శే. నల్లమిల్లి బుల్లిరెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి సుశీల వితరణతో సభకు విచ్చేసిన వారందరికీ ప్రసాదం అందజేయడం జరిగింది. ఇంతటి మహోత్తర కార్యక్రమం నిర్వహించినందుకు శ్రీ శారద సంగీత కళా సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కార్యదర్శి రఘునాథరెడ్డి , సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(సక్కు), మారెళ్ళ శ్రీకృష్ణ ఫణీంద్ర, కోశాధికారి వెంకట మునేశ్వర్ రెడ్డి, సమితి సభ్యులు బివివి రమణ, ఎల్ ఫణి కుమార్ ,కొవ్వూరి వెంకటరెడ్డి,కర్రివెంకట రామకృష్ణారెడ్డి, కర్రి వెంకటరెడ్డి, పాలి ఆంజనేయులు, సత్తి రామారెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, కర్రి శ్రీచంద్ర శేఖర రెడ్డి, చీకట్ల బూరయ్య, కర్రి అశోక చక్రవర్తి పాల్గొన్నారు

## విద్యా బాల మందిర్లో సంక్రాంతి సంబరాలు



**కొత్తపేట, మేజర్న్యూస్ :** డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల అంతా ముగ్గులు గొబ్బెమ్మలతో అలంకరించారు. విద్యార్థులు అందరూ చక్కగా సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణానికి అందం తీసుకు వచ్చారు. విద్యార్థినిలు కోలాటం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. బసవన్నల ఆటలతో అందరూ ఎంతో ఆనందించారు. పాఠశాల కరస్పాండెంట్ అనురాధ పండుగ విశిష్టత గురించి వివరించారు. విద్యార్థులు అందరికీ సంప్రదాయ స్వీట్ పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**చింతలపూడి,మేజర్న్యూస్:** స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి.సురేష్ మాట్లాడుతూ పల్లె ప్రజలు ఆనందోత్సవాలతో 3 రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి. ఇది ధనుర్మాసంలో వస్తుంది. అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే, సంక్రాంతి మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటాం. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణాయనం పూర్తిచేసుకొని ఉత్తరాయణంలోకి ప్రవేశించేటప్పుడుఈపండుగను జరుపుకుంటాం. అనగా మకర రాశిలోకి ప్రవేశించటం జరుగుతుంది. సంక్రాంతి ఉత్సవాలను కొందరు నెలరోజులపాటు జరుపుకుంటారని దక్షిణభారతదేశంలోని తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ఈ పండుగను జరుపు కుంటారు. ఈపండుగ 3 రోజులను భోగి, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో పిలుస్తారనీ పిల్లలకు వివరించారు. ఆటపాటలతో, బొమ్మల కొలువులతో, భోగిపళ్ళతో నృత్యాలతో పిల్లలు అలరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి,ఆర్ఐఉదయభాస్కర్, కోఆర్డినేటర్ వెంకటేశ్వర రావు ,డీన్ మధుబాబు ఏఓ రవీంద్ర ,ప్రీ ప్రైమరీ ,ప్రైమరీ ఇన్చార్జెస్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోడిపందాల బరులు సిద్ధం – ఇక జేబులు గుల్ల

**– గుండాట, పేకాట, బిర్యాని సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మద్యం స్టాల్ పెట్టే వారి నుంచి ముందే వసూళ్ళు**

**– సంక్రాంతి మూడు రోజులు నిర్వాహకులకు డబ్బే డబ్బు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ఖాకీ గెలుస్తుందా? కోడి గెలుస్తుందా ?అంటే చివరకు కోడి నిర్వాహకులనే గెలిపిస్తుందని పలువురు అంటున్నారు. ప్రతి యెడు జరిగినట్టే ఈ ఏడాది సంక్రాంతి పండుగ మూడు రోజులు కోడిపందాలు జరుగుతాయని పందాల రాయుళ్లకు నిర్వాహకులు భరోసా కల్పించేశారు. మండలంలోని తాటాకుల గూడెం జీలుగుమిల్లి, కామయ్యపాలెం, రాచన్న గూడెం, అంకన్న గూడెం,పి.రాజవరం,పి.అంకంపాలెం ములగలంపల్లి గ్రామాలలో కోడి పందాలు నిర్వాహకులు బరులను సిద్ధం చేస్తున్నారు. సంక్రాంతి మూడు రోజులు సంప్రదాయబద్ధంగా కత్తులు లేకుండా కోడి పందాలు నిర్వహణకు మౌఖిక అనుమతులు వచ్చినప్పటికీ దానిని ఆధారంగా అనేక అసాంఘిక అశ్లీలతలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. కోడిపందాల మాటున గుండాట, పేకాట, కోసుపందాలు, మద్యం బెల్ట్ షాపులు నిర్వహించడం, బిర్యాని సెంటర్లు ఏర్పాటు చేయడం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పెట్టుకునేందుకు నిర్వాహకులు అనుమతినిచ్చి ప్రాంతాన్ని బట్టి వీరి వద్ద నుండి ముందుగానే లక్షల్లో వసూలు చేసుకుని జేబులు నింపుకుంటారని పలువురు వాపోతున్నారు. సంప్రదాయాల పేరున మండలంలో మొత్తంగా కోట్లాది రూపాయలు చేతులు మారతాయని దానిలో నిర్వాహకులదే అధిక వాటాగా ఉంటుందంటున్నారు. అధికంగా ఆదాయం రావడంతో ప్రతి ఏటా పందాలపై ఆధారపడే నిర్వాహకుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ సర్వసిద్ది నూకరత్నం



**జగ్గంపేట,మేజర్న్యూస్ :** మల్లిశాల అంగన్వాడీ కేంద్రం 3 ను ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎమ్ పూర్ణిమ,స్థానిక ఎంపీడీఓ ఏవిఎస్ చంద్రశేఖర్ ఈ.ఓపిఆర్.డి.ఎమ్ ఎస్ భాస్కరరావు,గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం తనిఖీ నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎమ్ పూర్ణిమ అధ్యక్షతనగర్భవతులకు, బాలింతలకు సమావేశమును ఏర్పాటు చేసిప్రతీ అంగన్వాడీ కేంద్రములో నున్న ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ ఆధార్ కార్డులు నమోదు చేయించాలని, ఆధార్ కేంద్రాలు సచివాలయంలో ఏర్పాటు చేశారని, ఇప్పుడు అందరికీ హాస్పిటల్ డెలివరీ అవుతుంది కాబట్టి హాస్పిటల్ నందు అప్లై చేస్తే త్వరగా పుట్టిన తేది సర్టిఫికెట్ త్వరగా వస్తుందని ప్రతి 15 రోజులకు ఒకసారి ఆధార్ క్యాంప్స్ ఉంటాయని, పోస్ట్ ఆఫీసులలో కూడా ఆధార్ కిట్స్ ఉన్నాయని,ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టి పిల్లలకు ఆధార్ కార్డులు చేయించుకోవాలని తెలియజేస్తూ అలాగే అంగన్వాడీ కేంద్రము నందే ఆర్గానిక్ పంటలు పండించే పోషణ వాటిక ను ఏర్పాటు చేశామని, ఎటువంటి పురుగు మందులు కొట్టకుండా తాజాగా ఉండే ఆకుకూరలను, కూరగాయలను పండించి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఉపయోగించడమే కాకుండా గర్భవతులకు, బాలింతలకు పంపిణీ చేస్తున్నామని దానివలన తల్లీ బిడ్డా ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎమ్ పూర్ణిమ అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటిక చాలా ఆహ్లాదకరంగా ఉందని ఆర్గానిక్ పంటల దిగుబడి గురించి తల్లులకు అవగాహన కల్పించి పెరటి లో వారిని కూడా పెంచుకోమని ప్రోత్సహించడం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపిడిఓ ఏ వి ఎస్ చంద్రశేఖర్ అన్నారు. పోషణ వాటిక వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా క్రిమి సంహారక మందుల అవసరం ఉండదని ఆరోగ్యం తో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందని ఈఓపిఆర్ డి ఎమ్ ఎస్ భాస్కరరావు అన్నారు. పోషణ వాటికలో పండించిన పంట గర్భవతులకు, బాలింతలకు ఇవ్వడం అభినందనీయం అని గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం అన్నారు. గర్భవతులకు, బాలింతలకు తోట కూర, గోంగూర,పాలకూర ఆకుకూరలు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి,ఎంపీడీఓ , ఈఓపీఆర్డి, గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో కలిసి సహా పంక్తి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎమ్ .పూర్ణిమ, ఎంపిడిఓ ఏవిఎస్ చంద్ర శేఖర్, ఈఓపీఆర్ డి ఎమ్ ఎస్ భాస్కరరావు, గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం, సర్వసిద్ధి లక్ష్మణ రావు,రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ అమ్మాజీ, తల్లులు అంగన్వాడీ కార్యకర్త జి.కామేశ్వరి, హెల్పర్ చంటమ్మ, పిల్లలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో మినీ గోకులాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్

**– రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలకు లాంఛనంగా ప్రారంభోత్సవం**

**– స్థానిక రైతు యాతం నాగేశ్వరరావుకి గోవులు అందజేసిన పవన్ కళ్యాణ్**



**పిఠాపురం,మేజర్న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం మండలం కుమారపురంలో మినీ గోకులాన్ని ప్రాంభించారు. శ్రీ కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి... స్థానిక రైతు యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను పవన్ కళ్యాణ్ లాంఛనంగా ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా మినీ గోకులాన్ని ప్రారంభించి గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ. 1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించినట్లు అధికారులు తెలిపారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పవన్ కళ్యాణ్ పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ ఇంఛార్జులు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్వీఎస్ఎన్ వర్మ, కృష్ణంరాజు ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో మినీ గోకులాలు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు

**-రైతు శ్రీ యాతం నాగేశ్వరరావుకి గోవులు అందజేత**

**-రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలకు లాంఛనంగా ప్రారంభోత్సవం**

**-మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో అతి తక్కువ సమయంలో గోకులాల నిర్మాణం**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గం, కుమారపురంలో మినీ గోకులాన్ని ప్రాంభించారు. శ్రీ కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు శ్రీ యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ. 1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు. మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశు గణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ , పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ శ్రీ షణ్మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ ఇంఛార్జులు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్వీఎస్ఎన్ వర్మ, కృష్ణంరాజు ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కోట పురపాలక సంఘంలో రసభసగా మారిన బడ్జెట్ సమావేశం

**–అద్దె భవనాల వల్ల ప్రజాధనం**



**సామర్లకోట,మేజర్న్యూస్ :** సామర్లకోట పట్టణంలోప్రభుత్వ ప్రైవేటు భవనాలు ఉండగా అద్దె భవనాల్లో సచివాలయనిర్వహించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని 13 వ వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు మున్సిపల్ అధికారులను నిలదీశారు..సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారంమున్సిపల్ ఛైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ నేతల హరిబాబు మాట్లాడుతూసచివాలయాల అద్దె నిమిత్తము బడ్జెట్లో పొందుపరిచిన ప్రజాధనం వృధా అవుతుందని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ శ్రీవిద్య మాట్లాడుతూ వార్డులో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండేందుకుగాను అద్దె భవనాలు సచివాలయలకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్య సద్దుమణిగింది. ఐదో వార్డు కౌన్సిలర్ పిట్టా మాట్లాడుతూ స్థానిక స్టేషన్ సెంటర్లో నిర్మాణం చేస్తున్న గడియార స్తంభానికి,జగనన్న లే అవుట్ లో ఉన్న ప్రారంభోత్సవ శిలాఫలకంపై కౌన్సిల్ పేర్లుతో శిలాఫలకం ఏర్పాటు చేయాలని కోరారు. బడ్జెట్ ఆమోదిస్తున్నట్లు వైస్ చైర్మన్ ఓబాజాన్ మోజెస్ ప్రకటించడంతో సభ్యులు ఆమోదించారు. 9,79,19,205/-లుతో మిగులుబడ్జెట్ను ఆమోదించిన. కోట కౌన్సిల్ సామర్లకోట పురపాలక సంఘం 2024-2025 సంవత్సరానికి సవరించిన బడ్జెట్మరియు 2025-2026 సంవత్సరమునకు గాను బడ్జెట్ అంచనాల పై కౌన్సిలు ఆమోదించింది. శుక్రవారంవారం మున్సిపల్ ఛైర్మన్ గంగరెడ్డి అరుణ అధ్యక్షతన కౌన్సిల్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు.

**కోట బడ్జెట్ ఆమోదం** -2024-2025 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ నందు రూ.16,23,23,367/-లు ప్రారంభ నిల్వగా తీసుకొనబడినది. ఈ ఆర్థిక సంవత్సరమునకు గాను రూ.22,34,66,838/-లు రాబడిగా వచ్చుననియు అంచనా వేయబడెను. అందురూ.28,78,71,000/-లుఖర్చు కాగలదనియు అంచనాలు వేయబడెను. మరియు అందు రూ.9,79,19,205/-లు మిగులు బడ్జెట్గా చూపబడినది. 2024 2025 సంవత్సర మునకు రూ.9,79,19,205/-లు ప్రారంభ నిల్వగా తీసుకొనబడి నది. మరియు ఈ ఆర్థిక సంవత్సరమునకు రూ.29,9193,517/-లు రాబడిగా వచ్చుననియు అంచనాలు వేయబడెను. అందు రూ.36,36,86,000/-లు ఖర్చుకాగలదని అంచనాలు వేయ బడెను. ఇంకను అందు రూ.3,34,26,722/-లు ముగింపు నిల్వతో బడ్జెట్ అంచనాలు తయారు చేయబడెను. మున్సిపల్ ఛైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ ఛైర్మన్ గోకిన సునీత దేవి,ఉబా జాన్ మోజెస్ మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య ,మున్సిపల్ కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, ఆవాల లక్ష్మీనారాయణ, నేతల హరిబాబు, జట్ల మోహన్ ,సేపేని సురేష్,పిట్టా సత్యనారాయణ, మున్సిపల్ అధికారులు క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు సల్లూరు కళ్యాణ్ పాల్గొన్నారు.